జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 12 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5



# కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను ప్రారంభించిన మేయర్ నీరజ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా ను మేయర్ పూనకోల్లు నీరజ ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బైడ్ రహిత మామిడి పండ్ల ను ప్రజలకు అందించడంలో తన వంతు పాత్ర పోషించిన ఉత్తమ రైతు అవార్డు గ్రహీత బాణోత్ లక్ష్మణ్ నాయక్ ను అభినందించారు . గత 14 సంవత్సరాల నుండి తనను ఆదరిస్తున్న ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాలెపు విజయ , ఉద్యాన శాఖ అధికారి అనిత శ్రీ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .



# పేదల సంక్షేమమే ... ప్రభుత్వ లక్ష్యం

## రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**మంగళగూడెంలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

**వరద కష్టాలకు చెక్..**

మంగళగూడెం గ్రామంలో రూ. 2 కోట్ల 50 లక్షల వ్యయంతో కొత్తూరు నుండి కాచిరాజుగూడెం వరకు చేపట్టనున్న రోడ్డు మరియు స్లాబ్ కల్వర్టు నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో మిగతా 2 లో...



# అందుబాటులోకి వచ్చిన సైన్స్ మ్యూజియం

**సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా సైన్స్ మ్యూజియం అండ్ సైన్స్ సెంటర్ ను శనివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శిలాఫలకాన్ని ఆవిష్కరించి మ్యూజియం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఖమ్మం కమిషనర్ ఆఫ్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, బాల బాలికలు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇలాంటి సైన్స్ మ్యూజియంలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి

మిగతా 2 లో...

# మిషన్ భగీరథ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాధం



**మధిర ప్రజా జ్యోతి** మిషన్ భగీరథ మరమ్మత్తు పనుల్లో నిర్లక్ష్యం,తాగునీటి సరఫరాలో అంతరాయం,పైపులైన్ లీకేజీలను పట్టించుకోకపోవడంపై మిషన్ భగీరథ అధికారుల తీరుపై మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాధం ఆగ్రహం వ్యక్తం చేశారు. మధిర పట్టణంలోని మెయిన్ రోడ్డు తెలంగాణ తల్లి సర్కిల్ ఏరియాలో మిషన్ భగీరథ పైపు లీకేజీ అవ్వడంతో భగీరథ అధికారులు తవ్వకాలు చేపట్టి అలా వదిలేశారు దీంతో పాదాచారులకు,వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత దృష్టికి రావడంతో శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించిన చైర్మన్ మిషన్ భగీరథ అధికారులు సీరియస్ అయ్యారు. మీ నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు సురేష్,కృష్ణారెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు..

- ముని్సపాలిటీకి రూ.58.95 కోట్లు కేటాయించాం
- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మిగతా 2 లో...

## అభివృద్ధే మా అజెండా.. రాజకీయాలకు తావులేదు..



(మొదటి పేజీ తరువాయి...)

స్పష్టం చేశారు. శనివారం ఆయన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యం..**

గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదల ఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని మంత్రి విమర్శించారు. "ప్రజా పాలన మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. త్వరలోనే రెండో విడత ప్రక్రియ ప్రారంభిస్తాం" అని ప్రకటించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, మహిళా సంఘాలకు ఏటా రూ.24 వేల కోట్ల మేర వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు.

**లబ్ధిదారులకు బాసట**

ఖమ్మం రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను, 227 మందికి రూ.70.42 లక్షల విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం పంపిణీ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

కలిసి మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పర్యటనలో ఈ ప్రాంతంలో వరదల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూశానని, ఆనాడు ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకోవడం సంతృప్తినిస్తోందని అన్నారు. కల్వర్టు పనులను నాణ్యతతో, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

**మండలాభివృద్ధికి రూ.64.92 కోట్లు**

గడిచిన 27 నెలల కాలంలో ఖమ్మం రూరల్ మండలానికి రూ.64.92 కోట్ల అభివృద్ధి నిధులు వెచ్చించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించామని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**సంక్షేమ పథకాలపై భరోసా**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యానికి రూ. 500 బోనస్ వంటి పథకాలు నిరుపేదలకు అండగా నిలుస్తున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశ మంజూరైందని, త్వరలోనే రెండో దశ ఇళ్లను కూడా అందిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సంక్షేమం నుంచి వెనక్కి తగ్గేదే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి వచ్చిన సైన్స్ మ్యూజియం

(మొదటి పేజీ తరువాయి...)

ఈ జిల్లా సైన్స్ మ్యూజియం ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే, మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రాయోగిక నమూనాల ద్వారా శాస్త్ర సూత్రాలను సులభంగా అర్థమయ్యే విధంగా రిసోర్స్ పర్సన్ టీచర్లు విద్యార్థులకు వివరణ ఇవ్వాలని సూచించారు. ఈ మ్యూజియం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు పరిశోధనా దృక్పథం మరింతగా పెంపొందించబడాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సైన్స్ మ్యూజియం ఖమ్మం జిల్లాలో విద్యా అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనున్నదని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిరంతర పర్యవేక్షణ, స్ఫూర్తినిచ్చే గైడెన్స్ వల్లనే ఇది సాధ్యమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని పేర్కొన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు , జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామోహన్ రావు , వివిధ డివిజన్ల కార్పొరేటర్లు వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత రవి మారుత్ (దాత) జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారులు, శ్రీనివాసరావు, శ్రీధర్ బాబు, సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, రూబీ పంకజం, ప్రవీణ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు శైలజాలక్ష్మి, రాములు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బయోలాజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, రామారావు, ఫిజికల్ సైన్స్ ఫోరం బాధ్యులు ఆదిత్య కుమార్, హనుమా, ఆదిశేషు, నవీన్ కుమార్, మనోరమ, జుబేదా, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.





# తిర్లాపురం గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**చింతకాని ఏప్రిల్ 11ప్రజా జ్యోతి ప్రతినిధి:** చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలో శనివారం నాడు తిర్లాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి కొబ్బరికాయ కొట్టి పూలదండ వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.....మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకుంటారు. 19వ శతాబ్దపు గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, విద్యారంగ సంస్కర్త, మరియు కుల వ్యతిరేక ఉద్యమకారుడైన పూలే, మహిళా విద్య మరియు దళిత/బహుజన అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన సేవలకు గుర్తుగా ఈ రోజును స్మరించుకుంటారు. జననం ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు.






సామాజిక సేవలో భాగంగా అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు.

స్త్రీ పట్ల విద్య కోసం తన భార్య సావిత్రీబాయి పూలేతో కలిసి 1848లో పుణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారు.

సత్యశోధక్ సమాజ్ ఆధ్వర్యంలో సమాజంలో సమానత్వం కోసం 'సత్యశోధక్ సమాజ్' (సత్య శోధక సమాజం) ను స్థాపించారు.

జ్యోతిరావు పూలే సామాజిక సేవలను గుర్తించి, 1888లో 'మహాత్మా' బిరుదు ఇచ్చి సత్కరించారు.

జ్యోతిరావు పూలే గురించి భావితరాలకు ఈ సందర్భంగా తెలియజేశారు బ్రాహ్మణాధిస్వాతిపత్యాన్ని వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడు. అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపాడు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించాడు. ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధించవలసిరావడంతో ఉపాధ్యాయులెవరూ ముందుకు రాలేదు. చివరకు జోతిరావ్‌పూలే తనభార్య సావిత్రి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. పాఠశాల నిర్వహణలో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. కొంతకాలం పాఠశాలను నిర్వహించలేక మూసివేశాడు. అయినా పట్టు వదలక తన మిత్రులైన గోవింద్, వల్వేకర్‌ల సహాయంతో పాఠశాలను పునఃప్రారంభించాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851–52లో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవాడు. ఆనాడు సమాజంలో బాల్య వివాహాలు సర్వసాధారణంగా జరిగేవి. ముసలివారికిచ్చి పెళ్ళి చేయడంవల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువులయ్యేవారు. వీరు మళ్ళీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేదికాదు. అందువల్ల వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" స్థాపించి, వితంతువులైన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. జ్యోతిరావు పూలే కొనియాడారు.

ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. దళితుల అభ్యున్నతి, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు ఆయన జీవితాంతం కృషిచేశారు. విద్య ప్రాముఖ్యతను సమాజానికి తెలియజేశారు. ఆయన జయంతిని తెలంగాణలో పండుగగా నిర్వహిస్తోంది. సామాజిక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధనకు అందరం కృషి చేద్దాం, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ స్వాతి, ప్రీతం, అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, ఏ ఎన్ ఎం. రాజ్యం, నరసింహారావు, ఆశా వర్కర్ చాపలమడుగు రాణి, శౌరి, సైదులు, సీతారాములు, చాట్ల అశోక్, నరేష్, అంజమ్మ, యువతీ, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సకలజనుల ఆశీర్వాదంతో కవితక్క రాజకీయ పార్టీ ఆవిర్భావం

- **వైరా ఇంచార్జ్ జగదీష్**



**ఖమ్మం వైరా: ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** తెలంగాణ సకలజనుల మద్దతుతో ఈనెల 25న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కలవకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ఆవిర్భవించబోతున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్ ఆడిటోరియం వద్ద శనివారం పాత్రికేయుల సమావేశం జరిగింది. నాయకులు జాగృతి బోచర్ ఆవిష్కరించారు. జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ నలుమూలల నుండి వచ్చే వేలాదిమంది సకల జనుల సమూహం సమక్షంలో కొత్త రాజకీయ పార్టీ పేరును కలవకుంట్ల కవిత లాంచ్ చేయనున్నారని తెలిపారు. హైదరాబాద్ అద్వేయ కన్వెన్షన్ ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ నెంబర్ 6 మునిషీరాబాద్ మేడ్చల్ వద్ద జరుగుతుందన్నారు. ప్రజల రవాణా సౌకర్యాల వివరాలను వెల్లడించారు. జిల్లా అధ్యక్షులు గట్టు అరుణ, రాష్ట్ర నాయకులు వనం నాగేంద్ర, భానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ 50 వేల మందితో సభ జరగనుందని 20ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ ఫంక్షన్ హాల్ లో అన్ని సౌకర్యాలతో ఉంటుందని అన్నారు. తెలంగాణ నాన్ వెజ్ రుచులతో వంటకాలు ఉంటాయని, టిఫిన్ భోజనాలు అన్ని సౌకర్యాలు పార్టీ చూసుకుంటుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ నాయకత్వంలో ఈనెల 25న కవిత ప్రకటించబోయే తెలంగాణ రాష్ట్రప్రాంతీయ పార్టీకి వైరా నియోజకవర్గంలో నుండి వస్తున్న తెలంగాణ ఉద్యమకారులు యువకులు, విద్యార్థులు మహిళలు రైతులు కార్మికులు 24 ఉదయం తెల్లవారుజామున మూడు గంటలకి వైరా బస్టాండ్ కు చేరుకోవాలని తెలియజేశారు. ఉదయం 10 గంటల ఒక్క నిమిషానికి నూతన పార్టీని కవిత లాంచ్ చేయనున్నారని తెలిపారు. ఈ పార్టీ ప్రకటనలో తెలంగాణ నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు పాల్గొంటారని, వైరా నుండి రెండు బస్సులు బయలుదేరుతున్నట్టు తెలియజేశారు. ఒకటి వైరా టౌన్ నుంచి రెండోది కొనిజర్ల నుండి 100 మంది కార్యకర్తలతోని బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. అదే విధంగా ఇంకా నూతన ఉత్సాహంతోని యువకులు, విద్యార్థులు మహిళలు రైతులు కార్మికులు వస్తున్న వారు ఎవరైనా ఇన్చార్జికి ఫోన్ చేయాలని ఫోన్ నెంబర్ 8328199905 కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల అప్పారావు పరసకొండ బాబు నాగరాజు శ్రీనివాసరావు అల్లప్ప మోహన్ రావు సురేష్ ఆశీర్వాదం వెంకటేశ్వర్లు లక్ష్మి హసీనా రాములు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఏప్రిల్11(ప్రజా జ్యోతి)**సామాజిక విప్లవకారుడు, వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు సత్తుపల్లి సింగరేణి ఏరియాలో ఘనంగా ఏర్పాటు చేసినారు. శనివారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు, సింగరేణి బిసి అండ్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కార్మికులు హాజరై నివాళులర్పించారు.జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలువేసి,నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం, ముఖ్యంగా అణగారిన వర్గాల విద్యా సాధికారత కోసం పూలే చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జిఎం బొల్లం శ్రీనివాస్, బి.సి. లైజన్ ఆఫీసర్ బుడగం రామకృష్ణ, వివిధ బి.సి. అసోసియేషన్ సభ్యులు, యూనియన్ డెలిగేట్లు మరియు అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా జేవియర్ ఓసి -2 గనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.కిష్టారం ఓసి-2 గనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మఆధ్వర్యంలో నివాళులర్పించారు. జెవిఆర్ సిహెచ్ పి వద్ద హెచ్.ఓ.డి (హెచ్.ఓడి) కె.సోమశేఖర రావు ఆధ్వర్యంలోకార్యక్రమంనిర్వహించబడింది.జెవిఆర్ డిస్పెన్సరీ లో డిప్యూటీ సి.ఎం.ఓ (డిప్యూటీ సిఎంఓ) డాక్టర్ నరసింహారావు అధ్యక్షతన పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జ్యోతిబా పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీలో మహాత్మ పూలే జయంతి వేడుకలు



**కల్లూరు, ఏప్రిల్ 11: ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీలో మహాత్మా పూలే జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మహాత్మ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉబ్బన రాంబాబు, ఖమ్మం పాటి రాధా వీరస్వామి, నాయకులు మేకల కృష్ణ మేకతొట్టి పుల్లయ్య, కొండూరు కిరణ్ కుమార్, బైర్ల కాంతారావు, దామల రాజు, వేము దినాకర్, జంగం నరసింహారావు, కొత్తపల్లి వెంకటి, ఖమ్మంపాటి పుల్లారావు, రవి కుమార్ పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాల తొలి తరం గొంతుక... జ్యోతిబాపూలే

**సత్తుపల్లి ఏప్రిల్11(ప్రజా జ్యోతి)** సామాజిక ఉద్యమాల తొలితరం గొంతుక జ్యోతిబాపూలే అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సత్తుపల్లి డిపోలో జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల చైతన్యానికి ప్రతీక, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహాత్ముడు జ్యోతిబాపూలే అని అన్నారు. సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు జ్యోతిబాపూలే అని ఆయన కొనియాడారు. గొప్ప విద్యావేత్త, సంఘసంస్కర్త మహిళలకు విద్యను అందించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను డిపో మేనేజర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, పద్మావతి, కాంతారావు, ఏడీసీలు వెంకటయ్య, బాలస్వామి, ఎం వి కుమార్, జగన్నాథం, ఎర్నింగ్ సెక్షన్ బిసి విక్కీ, టైర్ ఎడిసి రమేష్, స్టేషన్ మేనేజర్ ఆనందం, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న నిందితుడు అరెస్ట్

- **2. 440 కిలోల గంజాయి స్వాధీనం**
- **అనుమానాస్పద వ్యక్తులను గమనిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**
- **మాదకద్రవ్యాల రవాణాపై కఠిన చర్యలు**
- **బోనకల్ ఎస్సై పోదిలి వెంకన్న**

**బోనకల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి ):**బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న నిందితుడను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా వైరా ఏసీపి సాదుల సారంగపాణి సలహాలు, సుచనలతో మధిర సీఐ దొంగరి మధు పర్యవేక్షణలో బోనకల్ ఎస్.ఐ పోధిల వెంకన్న ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శనివారం నిర్వహించిన వాహన తనికి లో ఒక వ్యక్తిని అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.శనివారం మధ్యాహ్నం 2.10 గంటల సమయంలో బోనకల్ మండల కేంద్రంలో అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలోని కృష్ణదేవాలయం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై అనుమానాస్పదంగా సంచరిస్తూ పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు.విచారణలో నిందితుడు తన పేరు పోసాని రవిరాజు, విజయవాడ చిట్టి నగర్ అని తెలిపాడు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను మధ్యవర్తుల సమక్షంలో పరిశీలించగా అందులో 2.440 కిలోల గంజాయి (2 ప్యాకెట్లు) లభించాయి.గంజాయిని డిజిటల్ వెయింగ్ మెషీన్‌తో తూకం వేసి, పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అతని దగ్గర ఉన్నఒక మోటార్ సైకిల్,ఒక మొబైల్ ఫోన్,ఒక క్యారీ బ్యాగ్ సీజ్ చేశారు.విచారణలో నిందితుడు ఈ గంజాయిని కృష్ణ, రవీంద్ర, తమ్మిశెట్టి కిరణ్, ఒడిశా రాష్ట్రానికి చెందిన రవి అనే వ్యక్తుల ద్వారా సేకరించి, అక్రమంగా విక్రయించడానికి తీసుకువస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. పై వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా మిగతా నిందితులను పట్టుకునేందుకు పోలీసుల దర్యాప్తు కొనసాగిస్తున్నారు.అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలనీ కోరారు . మాదక ద్రవ్యాల వినియోగం, రవాణాపై కఠిన చర్యలు తీసుకోబడుననీ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన ఐదు జిల్లాల స్థాయి వాలీబాల్ పోటీలు

- **బి ఆర్ అంబేత్కర్ 135 జయంతి సందర్భంగా నిర్వహించిన దుద్దెపూడి యూత్ గేమ్స్ కమిటీ**



**వేంసూరు ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి** బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భముగా, ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం, కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం, దుద్దేపూడి గ్రామంలో 2026 ఏప్రిల్ 11,12,13, తేదీలలో దూదేపూడి గేమ్స్ గ్రామ కమిటీ యూత్ వారిచే నిర్వహించబడుతున్నాయిఅని కమిటీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొరంపుడి శ్రీధర్ బాబు, మిరియాల చిన్న వెంకటేష్ మిరియాల నాగేశ్వరావు మిరియాల రవి పాల్గొన్నారు.

## పదేళ్ల తరువాత సిజేరియన్ డెలివరీ

- **హస్పిటల్ లో సౌకర్యాలు కల్పన అదనపు కలెక్టర్ ప్రత్యేక చోరవతో ఏర్పాట్ల**



**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:**పదేళ్ల తరువాత స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సిజేరియన్ డెలివరీ చేశారు. గత కొంత కాలంగా హస్పిటల్ లో కనీస సౌకర్యాలు లేకపోవటంతో సిజేరియన్ డెలివరీ లు చేపట్టలేదు. ఇటీవల జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ ప్రత్యేక చొరవ తీసుకుని కలెక్టర్ ఆదేశాలు మేరకు ఆపరేషన్ గది లో అధునిక వసతులకు నిధులు మంజూరు చేయించారు. అంతే కాకుండా పలుమార్లు పర్యటించి ప్రత్యేక శ్రద్ధ తో పనులు చేయించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సౌకర్యాలు కల్పించారు. శనివారం డాక్టర్ మంగళ, డాక్టర్ కె.రాజేష్ లు సిజేరియన్ డెలివరీ చేశారు. దానావాయి గూడెం కు చెందిన చందన కు ఒలిగోహైడ్రామ్నియోస్ బిడ్డ మెడకు నాడి చుట్టుకుని ప్రసవం ఇబ్బంది కలగింది. దీంతో సిజేరియన్ డెలివరీ చేశారు. స్పైనల్ అనస్తీషియా కింద ఎలక్టివ్ ఎల్ఎస్సీఎస్ తో పాటు బీటీ చేశారు. తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యాధికారిణి డాక్టర్.మంగళ తెలిపారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ కవిత, ప్రశాంతి లు సిజేరియన్ కు సహకరించారు. పదేళ్ల తరువాత సీహెచ్సీ లో సిజేరియన్ డెలివరీ చేశారు. ఇక నుంచి ఈ సిజేరియన్ డెలివరీలు చేసేందుకు సౌకర్యాలు ఉన్నట్లు తెలిపారు.

# నవభారత దీప్తి మహాత్మ జ్యోతిబాపూలే

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్



**సత్తుపల్లి ఏప్రిల్11(ప్రజా జ్యోతి)** మహాత్మ జ్యోతిబాపూలే 200 వ జయంతిని పురుష్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి మెయిన్ రోడ్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద 200వ జయంతి ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించారు.మొదటగా మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, కౌన్సిలర్ తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే కి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాల ధారణ చేశారు.

అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ నైతిక ధైర్యం నిరంతర సత్య అన్వేషణ సామాజిక శ్రేయస్ పట్ల అచంచలమైన అంకితభావం గల బోసిన ఉదాత జీవితం ఆయనది అన్ని ఎన్నో ఉద్యమాలకు సారధిగా సారథ్యం వహించి చిరస్మరణీయులయ్యారని ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు దేశ జనాల్లో నింపిన ఆత్మవిశ్వాసం అని నాగరికత పరిణామ క్రమంలో ఆయన చేసిన ఆసమానమైన సేవలు నేటికి లక్షలాది మందికి స్ఫూర్తిగా అందిస్తున్నాయని శ్రీనివాస్ అన్నారు.మహాత్మా జ్యోతిబా పూలే జ్ఞానం కొందరి గుత్తాధిపత్యం కాదని ఆ శక్తి అందరికీ అందాలని స్పష్టంగా గుర్తించారని అనేకులు అక్షరం జ్ఞానం అందని ద్రాక్షగా ఉన్న ఆ కాలంలోనే బాలికల కోసం విద్యా అవకాశాలు లేని వర్గాల కోసం పాఠశాలను తెరిచి విద్యా విప్లవానికి నాంది పలికినమహనీయుడు మహాత్మ జ్యోతి బాపూలే అని నారాయణవరపు శ్రీనివాస్ కొనియాడారు.నేడు జరిగే ఆయన దిశతాబ్ది జయంతి ఉత్సవాలు ప్రారంభ వేళ ఆయన ఆశయాలకు పునరంకితం కావటమే, మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులని శ్రీనివాస్ తెలిపారు.ఇప్పటికీ వారి జన్మించి రెండు వందల ఏళ్ళు గడుస్తున్నా మహాత్మ జ్యోతిరావు పూలే గతకాలపు శక్తి గానే కాకుండా నవభారత భవితకు మార్గదర్శక నిలిచారు అన్ని అయన తెలిపారునివాళులు అర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చెర్మన్ దొమ్మ ఆనంద్ బాబు,కాంగ్రెస్ నాయకులు చల్లరి వెంకటేశ్వరరావు,సిపిఎం నాయకులు మోరంపూడి పాండు, సర్వేశ్వరరావు,సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు అమర్ల పూడి శరత్, సింగరేణి మేనేజర్ బుడుగు రామ కృష్ణ, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,గ్రాండ్ మౌలాలి ,అకీమ్ ,వీరివాడు అపర్ణ నాగభూషణం, శరత్ ,తోట సుజాల రాణి, నసీమాషరీఫ్, ఉప్పు నాగమణి హనుమంతరావు, జొన్నలగడ్డ శ్రీను,కర్నాటి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు కోట సత్యనారాయణ, జనసేన నాయకులు అప్పారావు, రజక సంఘం పట్టణఅధ్యక్షులు వీరువాడ నాగభూషణం,ఆర్టీసీ యూనియన్ నాయకులు దొరబాబు, గెడ్డం శ్రీను, బీసీ డాక్టర్స్ యూనియన్ నాయకులు డాక్టర్ పెద్దిరాజు, జాగృతి నాయకులు సాగర్, కార్ ట్రావెల్స్ నాయకులు కిషోర్, ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జున్ రావు,బీసీ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు గంగాధర్ సతీష్, బీసీ ప్రింట్ మీడియా నాయకులు కాంత్, లక్ష్మణరావు, బీసీ సంఘం నాయకులు దుస్సా వెంకటేశ్వర్లుసోషల్ మీడియా జిల్లా ఇంచార్జి మరీదు ప్రసాద్,యువ జనసంఘంనియోజకవర్గంఅధ్యక్షులు కోమటి తిరుమలరావు, మహిళా సంఘం సత్తుపల్లి మండల అధక్షరాలు మోనిక,తో పాటుగా పెద్ద సంఖ్యలో ప్రజాసంఘల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం లో నెరవేరిన 20 ఏండ్ల సొంతింటి కల



**కల్లూరు ఏప్రిల్ 11:** ప్రజా జ్యోతి కల్లూరు మండలం పేరవంచ గ్రామ పంచాయతీలో నిరుపేదలైన కోట నాగమణి భర్త రాఘువులు (లేటు), మరియు కిసర అనిత సత్యనారాయణ రెడ్డి ల నూతన ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కల సహకారానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీకి మొదటి విడతగా మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ దశలో నిర్మాణంలో ఉన్నగృహాలు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులు సూచించారు. ప్రజా పాలనలో సొంత ఇల్లు నిర్మించుకోవాలనే ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం సాకారం అవుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మధుసూదన్ రెడ్డి, కీసర శ్రీనివాసరెడ్డి, అప్పయ్య ఇనపాల రామారావు, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, అంకిరెడ్డి రాఘవరెడ్డి, ఆవల ఏసు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూలీల ముఖాలకు పౌడర్ రాసిన ఫలితం శూన్యం

**బోనకల్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ఉపాధి కూలీల ముఖాలకు పౌడర్ రాసిన వారికి ఫలితం దక్కటం లేదు. ఉపాధి కూలీలకు ఫేస్ రికగ్నిషన్ సిస్టం చుక్కలు చూపిస్తుంది. వివరాల్లోకి వెళితే.. బోనకల్ మండల కేంద్రానికి చెందిన మల్లెల కోటయ్య , కృష్ణయ్య ఉపాధి కూలీ పనులు చేస్తున్న సమయంలో వారి ముఖాలు (ఎఫ్ ఆర్ ఎస్) యాప్ లో నమోదు కాకపోవడంతో హాజరు పడటం లేదు. దీనితో వారు మండుటెండలో ఉపాధి కూలీ పనులు చేసి వారి ముఖాలు యాప్ లో నమోదు కాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దీంతో తోటి కూలీలు ఎస్ఎంలో చూసిన చిట్కాతో వారి ముఖాలకు పౌడర్ రాశారు. అయినా సరే ఫలితం దక్కలేదు. ఈ సాంకేతిక సమస్యతో ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## నాగులవంచ గ్రామంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**చింతకాని ఏప్రిల్ 11ప్రజాజ్యోతి ప్రతినిధి:** మండలం పరిధిలో నాగులవంచ గ్రామంలో శనివారం నాడు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిరస్వేరో ఇంచార్జ్ సోమపొంగు శ్యామ్ సుందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు.మరియు విద్యావేత్త. అణగారిన వర్గాలు, దళితులు మరియు స్త్రీల విద్య, హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి, 1873లో "సత్యశోధక్ సమాజ్"ను స్థాపించి సామాజిక సమానత్వం కోసం పోరాడారు. సామాజిక కృషితో కుల వివక్షకు వ్యతిరేకంగా, శూద్ర, దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు.స్త్రీ విద్యతో భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి స్త్రీల చదువు కోసం పాఠశాలలు స్థాపించారు.సామాజిక సేవల కారణంగా ప్రజలు ఆయన్ను "మహాత్మ" (మహాత్ముడు) అని పిలుచుకున్నారు. ఆయన వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు మరియు అంటరానితనం నిర్మూలనకు ఎంత కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ స్వేరో ఇంచార్జ్ సోమపొంగు శ్యామ్ సుందర్,తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, రైతు ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు కోలేటి నాగేశ్వరావు, చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండ గోపి, మాతంగి రాజేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## నాగులవంచ పిఎసిఎస్ లో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రం ప్రారభించిన ఎమ్ సి చైర్మన్ అంబటి





**చింతకాని ఏప్రిల్ 11ప్రజా జ్యోతి ప్రతినిధి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క మరియు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, ఈ రోజు సాయంత్రం నాగులవంచ పిఎ ఎస్ సి సంఘం పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం (మార్క్‌ఫెడ్)ను ఎఎమ్సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రత్యేక విజ్ఞప్తి మేరకు డిప్యూటీ సీఎం నాగులవంచ పిఎ ఎస్ సి కు మార్క్‌ఫెడ్ కేంద్రం మంజూరు చేశారని తెలిపారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మార్క్‌ఫెడ్ కేంద్రంలో తమ పంటను అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని త్వరలోనే పిఎస్ సి పరిధిలో మరికొని కొనుగోలు కేంద్రలు ప్రారంభిస్తామని అంబటి అన్నరు.ఈ కేంద్రం మంజూరుకు కృషి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,మంత్రి తుమ్మల నాగేశ్వరావు మరియు ఎఎమ్ సి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం సిఇఒ శ్రీనివాసరావు, నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి, రేపల్లెవాడ సర్పంచ్ మడుపల్లి అంబిక, సీతంపేట సర్పంచ్ ఆళ్ల మణ్ణి, చిన్నమండవ సర్పంచ్ పర్స రామచంద్రరావు, ఒబెనబోయిన లక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, రైల్వే కాలనీ ఉప సర్పంచ్ బండి నరేష్, పాతర్లపాడు ఉప సర్పంచ్ సురేష్, సొసైటీ మాజీ చైర్మన్ నల్లమోతు శేషగిరిరావు,దేవాలయ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వర్లు, నాయకులు బొర్ర ప్రసాదరావు, అలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు, వెచ మంగయ్య, తొటకూరి వెంకటనరసయ్య, అలస్యం రవి, తేలుకుంట్ల శ్రీనివాసరావు, ఆళ్ల పానకాలు మద్దినేని నాగేశ్వరావు తాళ్లూరి యాదగిరి నున్న రామకోటయ్య అంబటి రాంబాబు సామినేని బాబురావు ,ఎటుకూరి రవి,అంబటి లచ్చయ్య,చిన్న భాస్కర్ లక్ష్మీపతి అంబటి శాంతయ్య, ఆలస్యం శ్రీనివాసరావు సొసైటీ సిబ్బంది కెనడీ, భార్గవ మరియు రైతులు సహకార సంఘము సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మత్తు వ్యసన నిర్మూలన సలహా కేంద్రం ప్రారంభం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం ఖమ్మం ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మత్తు వ్యసన నిర్మూలన సలహా కేంద్రం ను గౌరవనీయులైన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా మద్యపానం మరియు మత్తు పదార్థాల అలవాట్లకు గురైన సలహా సేవలు,చికిత్స సహాయం,పునరావాస మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా, ఈ కేంద్రం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి,ముఖ్యంగా యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.అలాగే ఆయన మత్తు వ్యసనం గురించి మాట్లాడుతూ,మత్తు పదార్థాలను పదే పదే వినియోగించడం వల్ల శరీరం,మనసు వాటిపై ఆధారపడే స్థితిని మత్తు వ్యసనం అంటారని, ఇది క్రమంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు, మానసిక అస్థిరత, కుటుంబ కలహాలు, సామాజిక సమస్యలు ఏర్పడతాయని వివరించారు.ఒకసారి ఈ అలవాటు ఏర్పడితే దాన్ని విడిచిపెట్టడం కష్టం అవుతుందని, కాబట్టి ప్రారంభ దశలోనే నివారణ చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మత్తు నియంత్రణ నియమ నిబంధనల బలోపేత దినోత్సవం ( డ్రగ్ కంట్రోల్ రెగ్యులటరీ స్ట్రెంగ్తినింగ్ డే ) సందర్భంగా సమావేశం నిర్వహించబడింది. ఇందులో డ్రగ్స్ మరియు మద్యపానం ఆరోగ్యానికి హానికరమని, వాటి వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం,సమాజంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తెలియజేశారు.ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలేరు నుండి నర్సింగ్ విద్యార్థులు, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల నుండి వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే వైద్య సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.నరేందర్,మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ సౌమ్య మిశ్రా , ఔషధ పరిశీలకుడు అనిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీల విజేతలకు జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా మత్తు వ్యసనాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్యమైన ముందడుగు పడింది.



# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ మహాత్మా జ్యోతిభా పూలే 199 వ జయంతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మహాత్మా జ్యోతిభా పూలే 199 వ జయంతి సందర్భంగా స్మరిస్తూ ఘన నివాళులు అరినచినారు.ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావులు స్వర్గీయ మహాత్మా జ్యోతిభా పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం ఆర్ & గెస్ట్ హౌస్ దగ్గర గల జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిభా పూలే అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధారణకు కృషి సల్పారని,దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్(సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని,సామాజిక సస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తి అని, జ్యోతి రావు పూలే తన సహచరి సావిత్రిబాయితో కలిసి మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని, జ్యోతి రావు పూలే భారత ప్రథమ సామాజికవేత్త,సమన్యాయ శోధకుడు అని కొనియాడారు అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలన,వితంతు పునర్వివాహాలు,బానిసత్వం నుంచి ప్రజలను చైతన్య వంతులను చేశారని, జ్ఞాన సంపదను అందరికీ అందటానికి వారు కృషి సల్పారని,వెనుకబడిన వర్గాల ప్రజలకు, మహిళల అభ్యున్నతికి కృషి సల్పారని అన్నారు. మనం అందరం ఆశయాలను ఆచరించడమే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్,మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,జిల్లా కాంగ్రెస్ నాయకులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,కిలారి అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓ బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్,రాకేష్,గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,సంపటం నరసింహారావు,కలిమేల భద్రం,పత్తికొండ శ్రీనివాస్,వెంకట్రావు నాయక్,రజీ,వేల్పుల మురలి , బండి నాగేశ్వరరావు,అల్లే సాయి కిరణ్, జహీర్ భాయ్,ఫరీద్ ఖాద్రి, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్,యశ్వంత్,పర్వత శ్రీనివాస్,తలారి నాగభూషణం,సముద్రాల శ్రీనివాస్ ,శ్రీలత, దామా స్వరూప,బలుసు లక్ష్మీ, వీరంశెట్టి సీతారాములు,సుకన్య,ఉమాదేవి,రమాదేవి, దుర్గారావు, బూర్ల లక్ష్మీనారాయణ, హరికిషన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పూలే స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్వహించాలి

- రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు



**బోనకల్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి ):**మహాత్మా జ్యోతి పూలే స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్వహించాలని రైతు సంఘం మదిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు రైతులకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రావినూతల గ్రామంలో రైతు సంఘం జెండాను రైతు సంఘం గ్రామ అధ్యక్షు కార్యదర్శి ఎస్కె నన్నే సాహెబ్, ఎరగని నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం రైతు సంఘం ఆధ్వర్యంలో 99 వ జ్యోతిరావు పూలే జయంతిని జరుపుకున్నారు. పూలే చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ గండు సైదులు, డాక్టర్ అసోసియేషన్ జిల్లా నాయకులు డాక్టర్ గోపి ,రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేంద్ర ,రావినూతల ఉపసర్పంచ్ దొండపాటి సత్యనారాయణ, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మది ర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ... సమాజ మార్పుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అందరూ చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 1,2 వార్డు నెంబర్ గార్లపాటి కిషోర్, పటాన్ అఫ్జల్, జిఎంపిఎస్ నాయకులు జోన బోయిన గురవయ్య, మంద వీరభద్రం ,గిరిజన సంఘం గ్రామ అధ్యక్షులు లావూరు వెంకటేశ్వర్లు, సోలా కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే





**నేలకొండపల్లి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:** బైరవునిపల్లి గ్రామం గ్రంథాలయ ఆవరణం లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి బహిరంగపల్లి గ్రామ సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ పెద్దపాక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మహారాష్ట్ర రాష్ట్రంలో పూణే పట్టణంలో 1927 ఏప్రిల్ 11న జన్మించారు.ఈ దేశంలో ఉన్న నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ సమాజామాజం కోసం అనునిత్యం ఉద్యమాలు చేసిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే. వెనకబడిన జాతులకు విద్యా చాలా అవసరం అని చెప్పి పాఠశాలలు ఏర్పాటు మహిళా విద్య కోసం కృషి చేసినటువంటి గొప్ప మహాత్ముడు అని, ఈ దేశంలో సత్యాన్వేషణ జరగాలని 1873 వ సంవత్సరంలో సత్యశోధకు సమాజం స్థాపించి ఈ సంస్థలో అన్ని కులాల వారు ఉండే విధంగా సత్యాన్ని అన్వేషించే ప్రజలందరి కోసం పోరాటం చేసినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండు సైదులు పెద్దపాక రామదాసు పోలంపల్లి శ్రీను బచ్చలకూర ముత్తయ్య 8 వార్డ్ మెంబర్ పెదపాక నాగేశ్వరరావు పెద్దపాక వెంకటేశ్వర్లు పెద్దపాక నారాయణ సుజేశ్వరరావు కళాకారుడు పెదపాక విజయ్ నూక లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం హైస్కూల్లో సైకిళ్లు పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో భీమవరం గ్రామంలో వేమిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మల్లు నందిని సహాయ సహకారాలతో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న సైకిల్స్ శనివారం భీమవరం హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ సర్పంచ్ వంగల నాగేశ్వరావు, ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షుడు శీలం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణ రావు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యరమల శ్రీనివాసరెడ్డి గ్రామ ఉప సర్పంచ్ గుర్రాల శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అడసర్ల పాడు సర్పంచ్ జమలా రావును పరామర్శించిన మండల నేతలు



**వేంసూరు. ఏప్రిల్ 11. ప్రజాజ్యోతి** మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ కాటేజమల్లారావు ను మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి మరి కొందరు నేతలు పరామర్శించారు. కాటేజమలారావు ఇటీవల ప్రమాదవశాత్తు చేయి విరిగినది విషయం తెలుసుకున్న మండల నాయకులు. పాల వెంకటరెడ్డి మరియు మాజీ ఎంపీపీ పగు ట్ల వెంకటేశ్వరావు, మాజీ జడ్పిటిసి మాజీ వైస్ ఎంపీపీ. దొడ్డ శ్రీలక్ష్మి వెంకటకృష్ణారెడ్డి. మరికొందరు నాయకులు ఆయనను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## నాలుగవ రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె



**మధిర ప్రజా జ్యోతి** విద్యుత్ శాఖలో సుదీర్ఘకాలం నుండి పనిచేస్తున్న కనీస వేతనాలు కూడా లేకుండా సబ్ స్టేషన్ ఆపరేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఆఫీస్ అసిస్టెంట్, వాచ్మెన్ గా వివిధ రూపాల్లో పని చేస్తున్న ఆర్టిజన్స్, అన్ మ్యాన్ మరియు పీస్ రేట్ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నాలుగు రోజుల నుండి సమ్మె కొనసాగిస్తున్నారు. మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ప్రాంగణం బయట ఏర్పాటుచేసిన శిబిరంలో విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె కొనసాగించారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో హోమియో దినోత్సవం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**ఖమ్మం బరహ్మాన్ పురం ప్రాంతంలో గవర్నమెంట్ ప్రైమరి స్కూల్ వద్ద ఉచిత ఆయుష్ మెగా వైద్యశిబిరం ఆయుర్వేద,హూమియో, యునాని ) నిర్వహించటం జరిగింది. 420 మంది ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో మధుమేహము, చర్మవ్యాధులు,కిళ్ళలోగములు ఆదితర దీర్ఘకాలిక వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య తిథులు ఆయుష్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల దేవి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ ఆయుష్ మెగా వైద్య శిబిరం నోడల్ ఆఫీసర్ డాక్టర్ కే పద్మావతి డాక్టర్ వై ఉపేందర్ డాక్టర్ సుధాకర్ డిపిఎం బాబు,డాక్టర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.